

సాహెబ్‌నగర్‌లోని శ్రీరామ్ గణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రూ.5.50 లక్షలకు అంబర్‌పేట్‌కు చెందిన వినీత్ గౌడ్ దక్కించుకున్నారు. ఉత్సవ నిర్వాహకులు ఆయనకు లడ్డూను అందజేశారు. అసోసియేషన్ 40వ వార్షికోత్సవం సందర్భంగా సహకరించిన వారికి అధ్యక్షుడు ముద్దగౌని జగన్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. - వనస్థలిపురం



కర్మన్‌ఘాట్ డిఫెన్స్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మంగళవారం రాత్రి లడ్డూను వేలంలో రూ.3,06,000 కు వైవీ రెడ్డి దంపతులు దక్కించుకున్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్.జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి మేక సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. - చంపాపేట



ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ వినాయకుడి లడ్డూ రూ.2.65 లక్షలు పలికింది. కాలనీకి చెందిన శశిధర్‌రెడ్డి స్వామి వారి లడ్డూను కైవసం చేసుకున్నారు. సంఘ్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా శశిధర్‌రెడ్డికి లడ్డూను అందజేశారు. - వనస్థలిపురం



సహారా ఉత్సవాల అడహక్ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి లడ్డూను రూ. 1, 81, 018 లక్షలకు సొంతం చేసుకున్న బహార్ సముదాయాలకు చెందిన భువనేశ్వరి గ్రూప్ అధినేత ఆనందస్వామి కుటుంబసభ్యులు - మన్సూరాబాద్

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



ఎంజేపీసీ టీబీసీ గురుకుల క్యాంపస్‌లో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కందుకూరు, సెప్టెంబర్ 18 : గురుకుల పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించి, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్ యూటీఎఫ్, గురుకుల జేఏసీ దశల వారీ నిరసనలో భాగంగా సోషల్ వెల్ఫేర్ స్కూల్, ఎన్ ఆర్ఐ క్యాంపస్, ఎంజేపీసీ టీబీసీ గురుకుల క్యాంపస్ కందుకూరులో నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల పనివేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని, ఉపాధ్యాయులకు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించే విధంగా చూడాలని కోరారు. ఉదయం 10 గంటలకు వస్తున్న ఉపాధ్యాయులు రాత్రి 9 గంటల వరకు ఉండాల్సి వస్తుందని చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల సొసైటీలో ఒకే వేళలను నిర్ణయిస్తూ.. జీవో నం.16 ప్రధాన కార్యదర్శి ద్వారా ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. జీవోలో టైం టేబుల్ శాస్త్రీయంగా లేదని చెప్పారు. విద్యార్థులపై ఒత్తిడి చేసే విధంగా ఉందన్నారు. నైట్ డ్యూటీ ఉన్న వారు మధ్యాహ్నం 2 గంటల వరకు ఉండాల్సిన పరిసితి అని చెప్పారు. ఉపాధ్యాయులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలను పరిగణలోకి తీసుకొని టైం టేబుల్‌లో మార్పు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కల్పన, శ్రీకిరణ్, దీప, మండల ప్రధాన కార్యదర్శి డాక్టరు బుగ్గ రాములు, కార్యదర్శి శేఖర్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



మండల విద్యా కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి నాయకులు

కందుకూరు, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలోని శ్రీచైతన్య ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు సామ సురేందర్‌రెడ్డి కోరారు. మండల విద్యాకేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో కో– ఆర్డినేటర్ సురేశ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి, కనీస నిబంధనలను పాటించకుండా వైన్స్ షాపుల సమీపంలో పాఠశాలను ఏర్పాటు చేశారని విచారం వ్యక్తం చేశారు. ఫీజులు ముక్కుపిండి వసూలు చేస్తూ, తల్లిదండ్రులకు కనీస గౌరవం ఇవ్వడం లేదన్నారు. మేనేజ్‌మెంట్‌పై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పాఠశాల ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో అరుణ్ కుమార్, అనిల్ పాల్గొన్నారు.

# స్వీపర్లకు రూ.24వేల చెక్కు అందజేత



బాలాపూర్ పాఠశాలలో స్వీపర్లకు చెక్కును అందజేస్తున్న డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

బడంగ్‌పేట, సెప్టెంబర్ 18 : ప్రభుత్వ పాఠశాలలోని స్వీపర్లను క్రమబద్ధీకరణ చేసి, ప్రతినెల వేతనాలు చెల్లించాలని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ డిమాండ్ చేశారు. బాలాపూర్ ప్రాథమిక పాఠశాలలో రెండు నెలలుగా స్వీపర్లకు వేతనాలు ఇవ్వక పోవడంతో ఆయన స్పందించి రూ.24 వేల చెక్కును వారికి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించడంతో పాటు పనిచేస్తున్న స్వీపర్లకు వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సమస్యలు పరిష్కరించ పోవడంతో అధ్వానంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతోనే సమస్యలు వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్వీపర్లకు వేతనాలు ఇవ్వాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడుతామన్నారు.


# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



డివైడర్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న హస్తినాపురం కార్పొరేటర్ సుజాతనాయక్

వనస్థలిపురం, సెప్టెంబర్ 18 : రోడ్డు డివైడర్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. సాగర్ రింగ్‌రోడ్ నుంచి బీడీఆర్ గార్డెన్ వరకు, టీకేఆర్ కమాన్ వరకు నిర్మిస్తున్న డివైడర్ పనులను బుధవారం కార్పొరేటర్ పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు రూ.80 లక్షలతో డివైడర్ నిర్మాణం పనులు చేపట్టామన్నారు. సాగర్ రింగ్ రోడ్ జంక్షన్‌లో రూ.1.80 కోట్లతో షటిల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్, వాలీబాల్ కోర్టును మంజూరు చేయించామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈ మల్లికార్జున్‌గౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, బిక్కునాయక్ పాల్గొన్నారు.

# వేలం పాటల్లో రూ.లక్షల్లో పలికిన వినాయక లడ్డూలు



దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్ – రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వినాయకుని లడ్డూను రూ. 2,71,000లకు దక్కించుకున్న మహాలక్ష్మీ పార్ బాయిల్డ్ (పోచారం) యజమాని వేముల శ్రీధర్‌తో అసోసియేషన్ సభ్యులు అమరవాది లక్ష్మీనారాయణ, ప్రొద్దటూరి రవీందర్, రాముని రామనాథం, పూరె లక్ష్మణ్, ఆమేటి శ్రీనివాస్, పాల మధుసూదన్



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వినాయక కలశాన్ని రూ.1,03,000లకు దక్కించుకున్న ఆమేటి శ్రీనివాస్‌తో అసోసియేషన్ సభ్యులు



శంకర్‌నగర్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయకుని లడ్డూను రూ.88 వేలకు దక్కించుకున్న జయకృష్ణ యాదవ్, శ్రీకాంత్ యాదవ్

# రెండోరోజూ నిమజ్జనానికి తరలిన గణనాథులు



విశేష పూజలందుకున్న గణనాథులు రెండోరోజూ నిమజ్జనానికి తరలివెళ్లారు. శ్రీపురం ఫ్రెండ్స్ అసోసియేషన్ గణపతిని బుధవారం నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాము, అన్నపూర్ణ, మల్లారెడ్డి శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, ప్రసాద్, సురేశ్, గౌతమ్, మోహన్ పాల్గొన్నారు. సలీంనగర్ షిర్డీసాయి సంస్థాన్ గణపతిని సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీపురం కృష్ణారెడ్డి, సభ్యులు రామకృష్ణ, దుబాయ్ శ్రీను, ముళ్లపూడి శ్రీనివాసరావు, భాగ్యనగర జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. - మలక్‌పేట



# మినీ ట్యాంక్‌బండ్‌లో 3,664 విగ్రహాల నిమజ్జనం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 18 : సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌లో ఈ ఏడాది 3,664 గణనాథుల నిమజ్జనం జరిగింది. మంగళవారం మొదలై బుధవారంతో ముగిసిన మహా నిమజ్జనం రోజున మొత్తం 703 గణనాథుల నిమజ్జనం జరిగింది. పోలీసులు భారీ బందోబస్తుతో పాటుగా అన్ని శాఖలు, విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి గణనాథుల నిమజ్జనాన్ని విజయవంతంగా, ప్రశాంతంగా పూర్తి చేశారు. మూడో రోజు మొదలుకుని మంగళవారం వరకు సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌లో మొత్తం 2, 961 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. కొన్ని చోట్ల గణనాథుల నిమజ్జనం మిగిలి ఉన్నది. నాగోలు చెరువు కొలనులో మొత్తం 1, 515 విగ్రహాలు , మన్సూరాబాద్ చెరువు కొలనులో 2,100 విగ్రహాలు, సచివాలయనగర్ పాండ్‌లో 785 విగ్రహాలు, హయత్‌నగర్ మండల కార్యాలయం పాండ్‌లో 540 విగ్రహాలు, ఎన్టీఆర్ నగర్ మార్కెట్ పాండ్‌లో 24 విగ్రహాలు, సరూర్‌నగర్ మండల మైదానం పాండ్‌లో 377 విగ్రహాలు , హస్తినాపురం పాండ్‌లో 321, వనస్థలిపురం పాండ్‌లో 167 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి.



చంపాపేట, సెప్టెంబర్ 18 : క్రికెట్ క్లబ్ గణపతి, బజరంగ్ యూత్ గణపతుల లడ్డూలకు వేలం వేశారు. క్రికెట్ క్లబ్ గణపతి లడ్డూ వేలం పాటలో పారిశ్రామిక వేత్త బసిగూడెం జంగారెడ్డి సుజాత దంపతులు తన కుమారుడు సోమ్‌నాథ్‌రెడ్డితో కలిసి పాల్గొని రూ. 3.51 లక్షలకు కైవసం చేసుకున్నారు. బజరంగ్ యూత్ గణపతి లడ్డూను సోమ శ్రీనివాస్ గుప్త రూ. 1.81 లక్షలకు కైవసం చేసుకున్నారు.





ఫ్రెండ్స్ కాలనీ వక్రతుండ వినాయక, దాండియా ఉత్సవ సమితి వినాయకుని లడ్డూను రూ.1, 36,000లకు కాలనీ సంక్షేమ సంఘ నాయకులు



శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ గణపతి లడ్డూను రూ.80 వేలకు దక్కించుకున్న ఎన్ఆర్ఐ భక్తుడు నర్సింగ్ (న్యూజిల్యాండ్)తో ఆలయకమిటీ అధ్యక్షుడు పీటీ శంకర్ ముదిరాజ్ -మలక్‌పేట

# 12 గంటల పాటు అన్నదానం

సైదాబాద్, సెప్టెంబర్ 18 : సైదాబాద్ ఎస్బీహెచ్ బ్యాంక్ పంచ కాలనీల ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం ఎస్బీహెచ్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని పలువురు ప్రశంసించారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్ కొనసాగిన నిమజ్జనాన్ని తిలకించటానికి తరలివచ్చిన భక్తులకు 12 గంటల పాటు లేకుండా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అన్నదానం చేశారు. మంగళవారం ఉదయం 12 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఏకదాటిగా వేలాది మంది భక్తులందరికీ 12 గంటల పాటు అన్నదాన ప్రసాదం చేశారు. పలు మండపాల్లో ప్రతిష్ఠించిన గణపయ్యలను బుధవారం కూడా నిమజ్జనానికి తరలించారు.



నిమజ్జనానికి తరలివెళ్తున్న వినాయకుడి వద్ద బీఆర్ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్‌రెడ్డి, ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి, కాలనీవాసులు.

# సమస్యల సాధనకు కార్మికులు ఐక్యంగా పోరాడాలి

మైలార్‌దేవ్‌పల్లి : సమస్యల పరిష్కారానికి కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ పిలుపునిచ్చారు. సీఐటీయూ కాటేదాన్ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. దీక్షలను రుద్రకుమార్ ప్రారంభించి మాట్లాడారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాం తంలో బిస్కెట్, ఆయిల్, కుర్‌కురే, మసాలా, పాపడ్, ప్లాస్టిక్ కవర్స్, మిర్చి, పసుపు, ఐరన్, డ్రమ్స్, కలర్స్, చాక్లెట్స్ తదితర అనేక పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఈ పరిశ్రమల్లో వలస కార్మిక చట్టం అమలు చేయడంలేదని, కార్మి కులకు కనీస వేతనాలు, జీతాలు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, ఐడెంటిటీ కార్డ్స్, వసతి కల్పించాలన్నారు. ఈనెల 30న హక్కుల సాధన కోసం జరిగే కార్మిక భవన ముట్టడి, ధర్నాలో కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులంతా పాల్గొనాలని కోరారు. సాయంత్రం వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. దీక్షల్లో నాయకులు బి.బాలరాజు, గోపాల్, రంగయ్య, వెంకటేశ్, రాములు, రాజు, సత్యనారాయణ, సత్తార్, జావెద్, ఆనంద్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం





విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషన్ సుమన్‌రావు, తదితరులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 18 : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు తెలిపారు. బుధవారం శంషాబాద్ పట్టణంలోని ' స్వచ్ఛత హి సేవ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడం ద్వారా ఆహ్లాదకరం వాతావరణం ఏర్ప డుతుందన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ మిషన్ సందేశాన్ని చదివి వినిపించారు. అనంతనం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బండ్లగూడ పరిధిలో..

బండ్లగూడ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిల్లో బుధవారం స్వచ్ఛత హి సేవ–2024 కార్యక్రమం చేపట్టారు. చెరువుల వద్ద శుభ్రత, సింగల్‌యూజ్ ప్లాస్టిక్‌పై, జీవీ పాయింట్ క్లీనింగ్ వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.




బండ్లగూడలో చెత్తనుతొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది, పరిశీలిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

# ఉచిత శిక్షణ..ఉపాధి కల్పన

## ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోండి

అంబర్‌పేట, సెప్టెంబర్ 18: బెత్లాహం పారామెడికల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు పలు కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పిస్తున్నట్లు డైరెక్టర్ ప్రసన్నకుమార్ తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్, మెడికల్ టెర్మినాలజీ, హూమన్ అనాటోమీ అండ్ సోసియోలజీ, పేషంట్ కేర్ సర్వీస్, ల్యాబ్ డెమోన్‌స్ట్రేషన్, ఫస్ట్ ఎయిడ్, బేసిక్ ఐటీ స్కిల్స్, ఎంఎస్ ఆఫీస్, ఇంగ్లిష్ టైపింగ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ అండ్ ఇంటర్వ్యూ స్కిల్స్, ఇంటర్‌నెట్ కాంసెప్ట్ వంటి అంశాల్లో ఆరు నెలల శిక్షణ ఇచ్చి అనంతరం ఉపాధి కల్పిస్తామన్నారు. పదో తరగతి పాస్ లేదా ఇంటర్ పాస్ / ఫెయిల్ అయిన 21 ఏండ్ల లోపు వారు అర్హులన్నారు. పదో తరగతి మెమో, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు దరఖాస్తుకు జతపరిచి నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తాలో గల బెత్లాహం పారామెడికల్ ఫౌండేషన్ కార్యాలయంలో అంద జేయాలన్నారు. సెల్ : 9866181010, 9848073735 లలో సంప్రదించాలని కోరారు.

# నేటి నుంచి రెండు రోజుల పాటు సదస్సు

వ్యవసాయ యూనివర్సిటీ, సెప్టెంబర్ 18 : ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా(పీపీఓఐ) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు శరత్ బాబు, డాక్టర్ జగదీశ్వర్ తెలిపారు. రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో గురు, శుక్రవారాల్లో సదస్సు నిర్వహించనున్నారు. ప్రధానంగా బ్రెయిన్ స్టోర్మింగ్, సేంద్రీయ ఎరువులు, బయోకెమికల్స్, ఫార్మింగ్, విత్తన పరిశోధన, పరిశీలన, పురుగుమందుల యాజమాన్యం తదితర అంశాలపై సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొని చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

# నాణ్యత పాటించని హోటల్ యజమానికి రూ. 10వేల జరిమానా



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాణ్యత పాటించని హోటల్ యజమానికి రూ. 10వేల జరిమానా విధించారు. హైదర్షా కోట్‌లోని శ్రీరమణ ఫుడ్ కోర్టును అధికారులు తనిఖీ చేసి నాణ్యత పాటించడం లేదని గుర్తించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. హోటల్ యజమానులు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే హోటళ్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. - బండ్లగూడ

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT : L.B.NAGAR**
**O.S.No. 608 OF 2024**
**Between:**
Kaluva Indira & 2 others
...Plaintiff No. 1 to 3
AND
The Tahsildar, Balapur Mandal, Ranga Reddy District & All Concerned
...Defendants
**PUBLIC NOTICE**
**To**
**THE ALL CONCERNED**
...Defendant No. 2
Please take the notice that the Plaintiffs have filed the above Suit for Declare them as the Legal Heirs of Late Kaluva Pratap Reddy, who died as intestate on 21-01-2024, to claim the all the rights accrued to them by way of survival ship and the matter is posted on **03-10-2024** for appearance of the parties. If anyone having objections, hence, it is directed to appear before this Hon'ble Court on **03-10-2024 at 10.30 am,** failing which the matter will be decided on the merits of the case.
**// BY THE ORDER OF THE COURT //**
**Sd/- M/s. N.MAHESH REDDY, MADEM LINGAIAH,** Advocates
Almasguda, Ranga Reddy Dist.,
**Cell: 9010521626.**
Counsel for the Plaintiffs